GROUP - A

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

(16వ శాసనసభ ఏడవ సమావేశం)

2026వ సం॥ ఆగస్టు, 19వ తేది, బుధవారం

వాగ్రూపమున అడుగబడు ప్రశ్నల జాబితా

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**(SEVENTH SESSION OF 16TH LEGISLATIVE ASSEMBLY)**

## List of Questions for Oral Answers

**Wednesday, the 19th of August, 2026**

**21.**

**గూడూరు నియోజకవర్గంలో యల్లసిరి కాలువ పనులు**

**1545 -** శ్రీ పాశిం సునీల్ కుమార్ :- జలవనరుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) గూడూరు నియోజకవర్గానికి సాగునీరు అందించే కండలేరు జలాశయం-సత్యసాయి గంగ (ఎస్ఎస్‌జి) యొక్క 7వ బ్రాంచ్ నుండి ప్రారంభమైన, 15L ప్రధాన కాలువ నుండి 13 కి.మి మేర విస్తరించి ఉన్న యల్లసిరి కాలువ పనులు నిలిచిపోయిన విషయం ప్రభుత్వం గమనించినదా;

(ఆ) అయినచో, ఆ పనులను పూర్తి చేయుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

**21.**

**YALLASIRI CANAL WORKS IN GUDUR CONSTITUENCY**

**1545 -** Sri Pasim Sunil Kumar:- will the MINISTER FOR WATER RESOURCES be pleased to state:

(a) whether the Government has noticed that the works of Yallasiri Canal which starts from the 7th branch of the Kandaleru reservoir - Satya Sai Ganga (SSG) and extends for 13km from the 15L major canal to provide irrigation water to Gudur Constituency have been halted;

(b) if so, the measures being taken by the Government to complete those works?

**22.**

**తిరుపతిలో టిడిఆర్ బాండ్ల కుంభకోణం**

**1770-** శ్రీ ఆరణి శ్రీనివాసులు :- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) తిరుపతిలో బృహత్తర రహదారుల ప్రణాళిక పేరుతో బదిలీ చేయగల అభివృద్ధి హక్కులు (టిడిఆర్) బాండ్ల కుంభకోణంలో ప్రమేయం ఉన్న ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల పై విజిలెన్స్ శాఖ సమర్పించిన నివేదిక ప్రకారం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమి;

(ఆ) ఆ వివరములు ఏమి;

**22.**

**TDR BONDS SCAM IN TIRUPATI**

**1770 -** Sri Aranii Srenevasulu:- will the MINISTER FOR MUNICIPAL ADMINISTRATION be pleased to state:

(a) the action taken against the public representatives and officers involved in the Transferable Development Rights (TDR) Bonds scam in the name of Master Roads Plan in Tirupati, as per the Report submitted by the Vigilance Department; and

(b) the details thereof?

23.

### ఏలేరు కాలువ బెడ్ రెగ్యులేటర్లు

**1634-** శ్రీ జ్యోతుల నెహ్రూ :- జలవనరుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ఏలేరు జలాశయం కింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించడంలో సమస్యలు ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందు నిమిత్తం తీసుకున్న చర్యలు ఏమి;

(ఇ) ఏలేరు కాలువ బెడ్ లెవల్ 3 అడుగుల నుండి 8 అడుగుల వరకు కుంగిపోవడం వలన వ్యవసాయ కాలువలకు తగినంత నీరు అందడం లేదను విషయం ప్రభుత్వం గుర్తించినదా;

(ఈ) ఆ సమస్యను పరిష్కరించేందుకు బెడ్ రెగ్యులేటర్ల నిర్మాణానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

23.

### BED REGULATORS TO YELERU CANAL

**1634-** Sri Jyothula Nehru:- will the MINISTER FOR WATER RESOURCES be pleased to state:

(a) whether it is a fact that there are problems in supply of water to the Ayacut under the Yeleru Reservoir;

(b) if so, the steps taken thereon;

(c) whether the Government has noticed that sufficient water is not being supplied to Agricultural Canals due to sinking of bed level from 3 feet to 8 feet in Yeleru Canal;

(d) the steps being taken by the Government for construction of bed regulators to address that issue?

24.

### గృహాల మ్యాపింగ్‌లో సవరణకు అవకాశం

**1612-** శ్రీ సుందరపు విజయ్ కుమార్ :- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు సచివాలయాల పోర్టల్‌లో సవరణకు అవకాశం లేకపోవడం వల్ల కొత్తగా వివాహమైన వారు మరియు ఒకే ఇంట్లో నివసిస్తూ వేర్వేరు కుటుంబాలుగా ఉన్నవారు సంక్షేమ పథకాలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమి;

(ఇ)ఎప్పటిలోగా ఈ సదుపాయాన్ని కల్పిస్తారు ఆ వివరములు ఏమి?

24.

### EDIT OPTION IN HOUSEHOLD MAPPING

**1612-** Sri Sundarapu Vijay Kumar :- will the MINISTER FOR SOCIAL WELFARE be pleased to state:

(a) whether it is a fact that due to lack of edit option in the portal of Swarna Gramam Swarna Wardu Sachivalayams, the newly married persons and the members of seperated families residing in the same house are facing hardships in availing welfare schemes;

(b) if so, the steps being taken in this regard and

(c) by when, it will be provided, the details thereof?

25.

### ఆళ్ళగడ్డలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**1731-** శ్రీమతి భూమా అఖిలప్రియ :- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ఆళ్ళగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తగినన్ని తరగతి గదులు, శాశ్వత భవనం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఆ) అయినచో, తగినన్ని తరగతి గదులతో శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రతిపాదన ఉన్నదా?

25.

### GOVERNMENT DEGREE COLLEGE IN ALLAGADDA

**1731 -** Smt. Bhuma Akhila Priya:- will the MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) whether it has been brought to the notice of the Government that the students of Government Degree College, Allagadda are facing severe hardships due to lack of sufficient classrooms and permanent building;

(b) if so, is there any proposal with the Government to allocate funds for the construction of permanent buildings with sufficient class rooms?

26.

## గ్రీన్ డేటా సెంటర్ విధానం

**1624 -** శ్రీమతి లోకం నాగమాధవి :- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) పెట్టుబడుల ప్రోత్సాహకంతో పాటు పర్యావరణ సుస్థిరతకు సమతుల్యత కల్పించే గ్రీన్ డేటా సెంటర్ విధానాన్ని అనుసరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా;

(ఆ) డేటా సెంటర్ల ఏర్పాటు కోసం భూములు సమకూర్చిన అర్హత కలిగిన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు ఉపాధి కల్పించడం, జీవనోపాధి పునరుద్ధరణ, పునరావాసం మరియు సమగ్ర సామాజిక ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం అందిస్తున్నదా;

(ఇ) ఆ వివరములు ఏమి?

26.

## GREEN DATA CENTRE POLICY

**1624 -** Smt. Lokam Naga Madhavi:- will the MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) whether the Government is committed to adapt Green Data Centre Poilcy that balances investment promotion with environmental sustainability;

(b) whether the Government is providing employment, livelihood restoration, rehabilitation and overall socio economic benefits to the eligible project effected families, those who have contributed land for establishment of Data Centres and

(c) the details thereof?

27.

## భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ పథకం

**1546-** శ్రీ రామకృష్ణ బాబు వెలగపూడి :- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) జి.ఓ.ఎంఎస్.నెం.243 ద్వారా జారీచేసిన భవన నిర్మాణాల క్రమ బద్ధీకరణ పథకం (బి పి ఎస్)ను, జి.ఓ.ఎంఎస్.నెం.296, 388 మరియు 301 ప్రకారం జారీ చేయబడిన ఇంటి స్థలాల పట్టాలకు అమలు చేశారు. ఆ జీ.ఓ ఇప్పుడు కూడా అమలులో ఉన్నదా;

(ఆ) సదరు పథకం క్రింద జరిమానాలో కేవలం 50 శాతం మాత్రమే వసూలు చేసిన విషయం వాస్తవమేనా; అయినచో, ప్రస్తుతం కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారా;

(ఇ) విశాఖపట్నంలో సదరు పథకం క్రింద గృహాల క్రమబద్ధీకరణ కోసం అందిన దరఖాస్తుల సంఖ్య ఎంత?

27.

## BUILDING PENALISATION SCHEME

**1546 -** Sri Ramakrishna Babu Velagapudi:- will the MINISTER FOR MUNICIPAL ADMINISTRATION be pleased to state:

(a) whether the Building Penalisation Scheme (BPS) notified under G.O.Ms.No.243 is presently in force which was implemented to House site Pattas sanctioned as per G.O.Ms.Nos.296, 388 & 301;

(b) whether it is a fact that only 50 percent of the penalty was collected under the said scheme; if so, whether the same procedure is being followed at present;

(c) the number of applications received in Visakhapatnam for regularisation of houses under the said scheme?

28.

## కొవ్వాడలో అణు విద్యుత్ కేంద్రం

**1686 -** శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు :- ఇంధన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) కొవ్వాడలో ఒక అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) అయినచో, ఆ వివరములు ఏమి?

28.

## NUCLEAR POWER PLANT AT KOVVADA

**1686 -** Sri Nadukuditi Eswara Rao :- will the MINISTER FOR ENERGY be pleased to state:

(a) whether the Government is contemplating to construct a Nuclear Power Plant in Kovvada;

(b) if so, the details thereof?

**29.**

## ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక సిబ్బంది కొరత

**1619-** శ్రీ సొంగా రోషన్ కుమార్ :- ఆర్థిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ఆర్ అండ్ బీ, గృహ నిర్మాణ, పంచాయితీరాజ్, నీటిపారుదల వంటి అనేక ప్రభుత్వ శాఖల్లో జూనియర్ ఇంజనీర్(జెఇ), జూనియర్ అసిస్టెంట్(జెఎ) వంటి సాంకేతిక సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్న విషయం ప్రభుత్వం గుర్తించినదా;

(ఆ) ఈ సిబ్బంది కొరత కారణంగా గ్రామ మరియు మండల స్థాయిల్లో అంచనాల తయారీ ఆలస్యం అవుతున్న విషయం వాస్తవమేనా;

(ఇ) ఆయినచో, ఇంజనీరింగ్ సిబ్బందిని త్వరితగతిన నియమించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

**30.**

## ఫీజు రీయింబర్స్‌మెంటు

**1713-** సర్వశ్రీ తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యరాస విశ్వేశ్వర రాజు, బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి :- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) 2025-26 మరియు 2026-27 ఆర్థిక సంవత్సరాల్లో త్రైమాసిక ఫీజు రీయింబర్స్‌మెంటుకు సంబంధించి ప్రభుత్వం నిధులను విడుదల చేసినదా; అయినచో ఆ వివరములు ఏమి;

(ఆ) 2019-24 మధ్యకాలంలో త్రైమాసిక ప్రాతిపదికన విడుదల చేసిన ఫీజు రీయింబర్స్‌మెంటు వివరాలు, జూన్ 2024-2025 కాలంతో కలిపిన వివరాలు ఏమి?

అమరావతి
17.08.2026

ప్రసన్న కుమార్ సూర్యదేవర
సెక్రటరీ-జనరల్, శాసనవ్యవస్థ

**29.**

## SHORTAGE OF TECHNICAL STAFF IN GOVERNMENT DEPARTMENTS

**1619 -** Sri Songa Roshan Kumar:- will the MINISTER FOR FINANCE be pleased to state:

(a) whether the Government has noticed the acute shortage of Technical staff like Junior Engineer (JE) and Junior Assistant (JA) in many Government Departments like R&B, Housing, Panchayat Raj, Irrigation etc;

(b) whether it is a fact that due to which preparation of estimates is being delayed at the village and Mandal levels due to shortage of these employees;

(c) if so, the measures being taken by the Government to recruit the Engineering Staff quickly?

**30.**

## FEE REIMBURSEMENT

**1713 -** Sarvasri Tatiparthi Chandra Sekhar, Matsyarasa Visweswara Raju, Buchepalli Siva Prasad Reddy:- will the MINISTER FOR SOCIAL WELFARE be pleased to state:

(a) whether the Government has released funds for quarterly fee reimbursement during the Financial Years, 2025-2026 and 2026-2027; if so, the details thereof;

(b) the details of Fee Reimbursement funds released quarterly during, 2019-2024; together with the details for June 2024 to 2025?

Amaravati
17.08.2026

**PRASANNA KUMAR SURYADEVARA**
Secretary-General to Legislature

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati